నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం ఏప్రిల్ 1, 2025

నేటి నుండి ఉపాధి హామీ కూలీ రేటు రూ.307

నవతెలంగాణ-దామెర

2025-26 ఆర్థిక ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి మొదలవుతున్న సందర్భంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇకనుండి పని చేస్తున్న కూలీలకి నిర్దీత పరిమాణంగల పని చేసిన వారికి ఇకనుండి ప్రభుత్వం 307 రూపాయలను ఇవ్వాలని నిర్ణయించినది ఇకనుండి ఫార్మేషన్ రోడ్లు, గుట్టల చుట్టూ కందకాలు,నీటి నిలువ కంద కాలు, ఫిష్ బ్రీడింగ్ ఫండ్స్, ఫారం ఫండ్స్ తదితర ప్రజా ఉపయోగకరమైన పనులకు ఎక్కువ ప్రాధాన్యతని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డిఆర్‌డిఓ టెలికాన్ఫరెన్స్ ద్వారా తెలిపినట్లు ఏపీవో తెలిపారు. సీతారాంపురంలో ఉపాధి కూలీ రేటు పైన కూలీలకు అవగాహన కల్పించి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం గురించి ఇరువైపులా ఉన్న రైతులతో ఏపీఓ మాట్లాడడం జరిగినట్లు తెలిపారు.మట్టి రోడ్డు వేశాక మొరం వేయడానికి1.5 కిలోమీటర్స్ రోడ్డు కి 15 లక్షల రూపాయలు ఈజీఎస్ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.



సైలానీబాబా దర్గాలో రేవూరి ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓగ్లాపూర్ సైలనిబాబా దర్గాలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దర్గా పీఠాధిపతి తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈద్ ముబారక్ తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లా డుతూ ముస్లిం సోదర సోదరీమణులంతా రంజాన్ పండుగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం అని సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒకటినని మానవులంతా సోదరభావంతో ఉండాలన్నారు. నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు 14వరకు పెంపు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-సుబేదారి

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు ఏప్రిల్ 14వరకు పెంచినట్లు సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు.వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాంజాన్ పండుగ వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం ఈద్-ఉల్-ఫితర్ పండుగ వేడుకల్లో ప్రత్యేక నమాజ్‌ను జామీ మసీద్ ఇమామ్ మహబూబ్ ఖురాన్‌లోని ప్రవచనాలను బో ధించారు. రంజాన్ పండుగ ప్రాము ఖ్యతను, మహ్మద్ ప్రవక్త ప్రబోధించిన ప్రవచనాలను వివ రించారు. ఈ ప్రార్థనల అనంతరం ముస్లీమ్‌లు ఒకరికొకరు అలిం గనం చేసుకొని సంతోషాలను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జకాత్ ఫిత్రాలు, హదీయాలు డబ్బు రూపేన పేదలకు అనాధలకు, వితంతువులకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావెద్, జామి మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ నబీ, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ అయూబ్ మీర్జా, మసూద్ అలీబేగ్ ,మమ్మద్ రబ్బానీ, మహమ్మద్ ఆఫీస్, ఇర్ఫాన్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

పాల్గొన్న జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో సోమవారం ముస్లింల ప్రధాన పండుగ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని ము స్లింలకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎండీ రహ మాత్ పాషా ఆధ్వర్యంలో తయారు చేసిన సేమ్యాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనం తరం శ్రీనివాస్‌నాయక్ మాట్లాడారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను పవిత్ర మాసంలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నింటి సునీల్‌రావు, రంగు జనార్దన్,నరెడ్ల సంతోష్, కొమ్ము రమేష్, రావుల రాజు,వంగా సాయికష్ణ, నూనె మణికుమార్ పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభబండ్లు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని చంద్రగొండ గ్రామంలో ఉగాది పండుగ, పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభా బండిని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ప్రారం భించారు. కాంగ్రెస్ మండల అధ్య క్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, బూరుగు నరేష్, గ్రామ అధ్యక్షులు అనిల్, తమ్మిశెట్టి సాంబయ్య, బక్కి నరేష్, నరసయ్య, సారయ్య పాల్గొన్నారు.



అనారోగ్యంతో టిప్పర్ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలం తోపనపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులో టిప్పర్ డ్రైవర్ అనారోగ్యంతో మతి చెందినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. జార?ండ్ రాష్ట్రంలో పాలము జిల్లా మేదిని నగర్కు చెందిన టిప్పర్ డ్రైవర్ బబ్లు రామ్ (45) అనారోగ్య సమస్యతో నిద్రలోనే చనిపోయినట్లు మతుని ఓనర్ జిన్నా శ్రీకర్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

ఆర్ఎస్‌పి డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

అక్రంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్య అని అన్నారు. 400 ఎకరాల పర్యావణం అడవికి సంబంధించిన ఆనవాళ్ళు లేకుండా చేయడానికి జెసిబి లను బుల్డోజర్‌లను తీసుకురావట మెంటనీ ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని గత రెండు శతాబ్దాలుగా కేంద్రీయ యూనివర్సిటీ భూములకు అనేక కారణాలు చూపిస్తూ ప్రభుత్వము ఆ భూములను ఆక్రమిస్తుందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలంను ఆపి జెసిబిలు బుల్డోజర్లను పోలీసు బలగాలను వెనుకకు రప్పించి అరెస్టయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



'ఎర్రబెల్లి', 'పల్లా'పై కేసీఆర్ ఫైర్..

దూరంగా వుంటున్న ఆ ఇద్దరూ..
బీఆర్ఎస్‌లో భగ్గుమంటున్న విభేదాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఆ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈనెల 27వ తేదీన ఉమ్మడి వరంగల్‌లో నిర్వహించాలని తలపెట్టిన రజతోత్సవ సభ స్థలి విషయంలో మాజీ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిల ఏకపక్ష ధోరణి, ఆధిపత్య వ్యవహారశైలిపై బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తోపాటు పలువురు నేతలు పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో ఆ ఇద్దరూ నేతలను పిలిచి మరీ కేసీఆర్ క్లాస్ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.



ఇద్దరి నేతలపై ఫిర్యాదు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో పార్టీలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అధికారంలో వున్నప్పుడు, ప్రతిపక్షంలో వున్న ఈ ఇద్దరూ నేతలు ఆధిపత్యం చెలాయించ'డాన్ని నేతలు ప్రశ్నించినట్లు సమాచారం.

ఆ ఇద్దరూ దూరం.. దూరం..

బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్ల విషయంలో తలెత్తిన విభేధాలు పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి. బిఆర్ఎస్ పార్టీలో నేతల మధ్య విభేధాలు మరింతగా బహిర్గతమయ్యాయి. బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ జోక్యం చేసుకొని పరిస్థితిని సరిదిద్దే క్రమంలో భాగంగా ఇద్దరూ నేతలను దూరంగా పెట్టినట్లు పార్టీలో కీలక నేతల మధ్య చర్చ సాగుతుంది. ఈ నేపథ్యంలోనే బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సైతం ఆ ఇద్దరూ నేతలు గైర్హాజరయ్యారని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆధిపత్యంతో గందరగోళం..

ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతల మధ్య విభేదాలు పార్టీ శ్రేణుల్లో గందరగోళాన్ని సృష్టించాయి. అధికారంలో వున్నప్పుడు విభేధాలున్నా బహిర్గతం కాలేదు. ప్రతిపక్షంలో వుండడంతో నేతల మధ్య వున్న విభేదాలు తరుచూ బహిర్గత మవుతున్నాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు వున్న విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. బిఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు సైతం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, 'దాస్యం'కు మధ్య సయోధ్య లేదు. 'పల్లా'కు, 'దాస్యం' మధ్య విభ 'దాలున్నాయి. అప్పుడు వారి మధ్య వున్న విభేదాలు బహిర్గతం కాకున్నా ప్రతిపక్షంలో వుండడంతో తరుచూ వారి మధ్య విభేదాలు బయట పడుతుండడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారంలో వున్నప్పుడు, లేనప్పుడు ఈ ఇద్దరూ నేతలు ఆధిపత్యం చెలాయించడాన్ని నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు.

'దేవాదుల' టన్నెల్ లీకేజీ..

వృథాగా పోతున్న గోదావరి నీరు
లీకేజీలకు మరమ్మతులు షురూ..
సాధారణమేనంటున్న అధికారులు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేవాదుల ప్రాజెక్టు మూడో దశ మూడో ప్యాకేజీ దేవన్నపేట పంప్‌హౌజ్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు వస్తున్న గోదావరి జలాలు రిజర్వాయర్‌కు ముందు టన్నెల్ లీకేజీతో ఎగసిపడడంతో నీరంతా వృథాగా పోయింది. మార్చి 27వ తేదీన దేవన్నపేట పంప్‌హౌజ్‌లో ఒక్క మోటర్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఆదివారం ధర్మసాగర్ రిజర్వాయర్‌కు ముందే టన్నెల్‌లో లీకేజీ ఏర్పడి పెద్ద ఎత్తున గోదావరి జలాలు ఎగిసి బయటకు దూకాయి. దీంతో నీరు పెద్ద మొత్తంలో వృథా అయ్యింది. ఈ విషయం తెలుసుకొని దేవన్నపేట పంప్ హౌజ్‌లో మోటర్‌ను ఆఫ్ చేయడంతో లీకేజీ నుండి నీరు నిలిచిపోయింది.

లీకేజీలకు మరమ్మతులు షురూ..

ధర్మసాగర్ రిజర్వాయర్‌కు ముందు ఏర్పడిన టన్నెల్ లీకేజీకి ఏజెన్సీ ఇంజనీర్లు హుటాహుటిన మరమ్మతులు చేపట్టారు. త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేసి మళ్లీ దేవన్నపేట పంప్‌హౌజ్‌లో బిగించిన మోటర్‌ను ఆన్ చేసి ధర్మసాగర్ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపడానికి అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.



సాధారణమే..

దేవన్నపేట పంప్‌హౌజ్ నుండి గోదావరి జలాలను ఎత్తిపోసే క్రమంలో తొలిదశలో ఇలాంటి లీకేజీలు సర్వసాధారణమేనని నీటిపారుదల శాఖాధికారులు చెబుతున్నారు. వీటన్నింటిని ఎప్పటికప్పుడు లీకేజీలకు మరమ్మతులు చేసి ముందుకు సాగుతామంటున్నారు. ఇప్పటికే ఏజెన్సీ కంపెనీలు లీకేజీల మరమ్మతులు చేపట్టారు.

నిస్వార్థతకు, ఆధ్యాత్మికతకు ప్రతిష్ట రంజాన్

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
ఘనంగా రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

రంజాన్ నిస్వార్థతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమనిష్ఠలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన వేడుకని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని నెక్కొండ ఈద్గా మైదానంలో ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుందని, మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివద్ధి కన్నా మానవత్వం ప్రధానమని పండుగ గుర్తు చేస్తుందన్నారు. నెక్కొండ ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో చిన్నారులు అబ్దుల్, రెహమాన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రార్థనలు చేసి ఆలింగనంతో శుభాకాంక్షలు చెబుకుంటూ పలువురిని ఆకట్టుకున్నారు. రంజాన్ వేడుకలు ప్రార్థనల్లో చిన్నారులతో సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, చెన్నకేశవులు, సాయికష్ణ, కొల్లి సుబ్బారెడ్డి, మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షబ్బీర్, అన్వర్, ఇబ్రహీం, ఎండి అఫ్జల్, అమీర్, యాకుబ్ పాషా, సలీం పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా, జిల్లా కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నభితోపాటు పలువురు పాల్గొన్నారు.



అమీన్ పేట మాజీ సర్పంచ్‌కు దొంతి పరామర్శ

మండలంలోని అమీన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బూరుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇక సన్న బియ్యం నిరవధికంగా పంపిణీ : దొంతి

నవతెలంగాణ-నర్సంపేట

ఇక సన్న బియ్యం ప్రతి నెల నిరవధింకంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గురిజాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు సన్న బియ్యం వరంలాంటిదని నియోజకవర్గంలో 2,59,148 మందికి ప్రతి నెల 6 కిలోల చొప్పున పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందుకోసం ప్రతి నెల రూ.9 కోట్ల 45లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో పీ.ఉమారాణి, తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్న సత్తెమ్మ జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత సత్యమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారిని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు..అనంతరం సత్యమ్మ జాతరలో కాంగ్రెస్ పార్టీ తరపున ఏర్పాటుచేసిన ప్రభ బండ్లను డప్పు సప్పుల్ల కోలాటాల నడుమ ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మహిళా నాయకురాలు తొర్రి పద్మ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను ముస్లిం పవిత్రంగా జరుపుకుంటారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయన ముస్లింలతో కలిసి ఈద్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెలరోజుల పాటు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వ దినాన్ని ఆనందంగా జరుపు కుంటున్న ముస్లింలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోందని చెప్పారు. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు మాజీ కోఆర్డినేటర్ చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, రాయపురం రమేష్, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి సదానందం, రంగు కుమార్, అర్శం కుమార్, బీఆర్ఎస్ యూత్ నాయకులు బోట్ల శ్రీకాంత్, పూల్లురి రజినీకాంత్, చిన్నపెల్లి అజయ్ పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వానం

సభ్యులకు రూ.50,116 విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం ప్రతిష్ట వచ్చే నెల 2 నుండి 4 వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆలయ నిర్మాణ కమిటీ, వడ్లకొండ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్ ఆధ్వర్యంలో కలిసి దేవాలయం ప్రతిష్ట ప్రారంభానికి ఆహ్వానం పలుకుతూ దయాక్ రావును శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ క్రమంలో మాజీ మంత్రి దయాకర్‌రావు తనవంతు సహాయంగా దేవాలయం నిర్మాణం సభ్యులకు రూ.50,116 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య, కరిమిళ్ల దేవేందర్ రావు, జుట్టుకొండ రమేష్ జుట్టుకొండ రాజు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ చిన్న నర్సయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, దాడి వినయ్, పొడిశెట్టి దేవేందర్, జుట్టుకొండ నాగయ్య, పంతంగి శంకర్, పోకల రాకేష్, సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం కమిటీ భక్తులు పాల్గొన్నారు.

సుధాకర్‌రావుకు 'ఎర్రబెల్లి' సత్కారం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధాయులు ఉసిరికపెల్లి సుధాకర్‌రావు ఉపాధ్యాయ పదవి విరమణ కార్యక్రమం హనంకొండలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని సుధాకర్‌రావు దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని అన్నారు.ఆయనతో పాటు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లు గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సత్తెమ్మ జాతర పురస్కరించుకొని అమ్మ వారిని బిజెపి నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, తొర్రి లక్ష్మణ్, లింగమూర్తి, దేవేందర్, నాగరాజు, వాసుదేవ్, రవి, రజని, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం ఏప్రిల్ 1, 2025 www.navatelangana.com

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారురాలు రహీ మున్నీసాబేగం తన స్వగృహంలో నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులను నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు.

జాబ్‌మేళాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల

ఈ నెల 4న జాబ్‌మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్‌మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీ లించారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కల్హారు అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థుల అరెస్టు హేయమైన చర్య

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

నవతెలంగాణ-పరకాల

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టు హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. సోమవారం సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టులను నిం ‌సిస్తూ పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన గత ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్ బొక్కల పాటి బన్నీ పాల్గొన్నారు



గ్రూప్-1 అధికారిగా తోట సోని ఎంపిక

సోనికి పలువురి అభినందనలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌కు చెందిన తోట దామోదర్-జ్యోతి కుమార్తె తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్-1 జనరల్ ర్యాంకుల జాబితాలో తోట సోనికి రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు, మల్టీ జోన్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల ప్రోద్బలంతో ప్రతిష్టాత్మకమైన డిల్లీలోని జెఎన్‌యూలో ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో పిజి పూర్తి చేసింది. అప్పటి నుండి సివిల్స్ ప్రిపరేషన్‌లో ఉంటూ తెలంగాణాలో టీజీపీఎస్సీ గ్రూప్స్‌కు కూడా ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తుంది. ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 లో కూడా జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్-3లో ఉద్యోగ అర్హత సాధించింది. జిల్లాలోని నడికుడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన సోని టైలర్స్ స్ట్రీట్‌లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్న తోట దామోదర్, జ్యోతి కూతురుగా మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోనిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.



ఉత్తమ సేవల కోసం కన్స్యూమర్ ఫీడ్ బ్యాక్ సెల్

విద్యుత్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-నక్కలగుట్ట

నక్కలగుట్ట టీజీ ఎన్పీడీసీఎల్ భవన్‌లో సోమవారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడానికి కన్స్యూమర్ ఫీడ్ బ్యాక్ సెల్ కొత్తగా ఏర్పాటు చేశామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ మార్చి నెలలో వివిధ క్యాటగిరిలో రిలీజ్ చేసిన కొత్త సర్వీసులలో రాండమ్ గా రోజుకు 60 మంది వినియోగదారులకు ఫోన్ చేసి నాలుగు ప్యారా మీటర్లలలో ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని, ఇలా ప్రతి నెల దాదాపు 1800 వినియోగదారులతో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. కన్స్యూమర్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు ప్రతీ మూడు నెలలకోసారి వారు చేసిన ఉత్తమ సేవల ఆధారంగా అందచేయడం జరుగుతుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వార్షిక అవార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారుల ఫీడ్ బ్యాక్ వలన మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని సీఎండి అన్నారు.



పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పథకం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేద ప్రజల ఆకలి గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, పేదల కోసమే సన్నబియ్యం పథకం అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శివీరమల్ల రంజిత్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం అనునిత్యం కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని, నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఉగాది రోజున సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రంజిత్‌రెడ్డి తెలిపారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సన్న బియ్యం పథకాన్ని స్వాగతించాలని, సద్వినియోగం చేసుకోవాలని రంజిత్‌రెడ్డి తెలిపారు.



హిమోఫిలియా ఉచిత రక్త పరీక్ష శిబిరం

నవతెలంగాణ నయీంనగర్

హిమోఫిలియా సొసైటీ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని రెడ్‌క్రాస్ హాల్‌లో ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిమోఫిలియా రోగుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి, వారికి అవసరమైన వైద్య సహాయం అందించడానికి ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ శిబిరంలో సుమారు 35 మంది హిమోఫిలియా రోగులకు ఫ్యాక్టర్ అస్సే , ఇన్హిబిటర్ స్క్రీనింగ్ వంటి అత్యవసర పరీక్షలు నిర్వహించబడ్డాయి. హిమోఫిలియా సొసైటీ వరంగల్ చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఆరోగ్య సేవలను సమాజంలో అందుబాటులోకి తేవడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమైనది. ఈ ఉచిత శిబిరం కేవలం రక్త పరీక్షలకే పరిమితం కాకుండా, వైద్య అవగాహన పెంపొందించడంలో, సహకారాన్ని మరింత బలపర్చడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణుల ముఖ్య పాత్ర ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. ఎంజీఎం హాస్పిటల్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వైద్య గౌతం, రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి వంటి ప్రముఖ వైద్య నిపుణులు శిబిరానికి హాజరై, రోగులకు సముచిత వైద్య సూచనలు అందించారు.



యూనివర్శిటీ భూముల వేలం ఆపాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400ఎకరాల భూమిని వేలం వేయడం ఆపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలని, విద్యార్థులపై లాఠీచార్జి నిరశిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ భూములను వేలం వేస్తూ కార్పొరేటు సంస్థలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరించద్దని, నిరసన తెలిపే హక్కును నొక్కి పడేసే ప్రయత్నం చేస్తుందని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం సమంజసం కాదన్నారు. యూనివర్సిటీల అభివద్ధికి కషి చేయాల్సిన ప్రభుత్వం, అలా చేయకుండా భూములను అమ్మే ప్రయత్నం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్‌లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు. ప్రభుత్వ భూమి ఎక్కడ లేదా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన చోటే ఉందా అని అన్నారు. ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద కార్పొరేట్‌లకు అప్పనంగా అప్పచెప్తూ విజ్ఞాన వంతులను తీర్చిదిద్దాల్సిన విద్యాలయాల భూములపై ప్రభుత్వం కన్ను పడిందని, భవిష్యత్తు విద్యార్థుల కోసం ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని, జేసీబీలను వెనక్కి పంపాలని శాంతియూత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, డివైఎఫ్ఐ నాయకులు వేలు సన్నీ, రమణారెడ్డి, రమేష్, శ్రీకాంత్, చంటి పాల్గొన్నారు.



హెచ్‌సీయూ భూముల జోలికి వస్తే ఊరుకోం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను 400 ఎకరాలను వేలం వేసి ఇతర ప్రైవేట్ కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారని, విద్యార్థులు తమ భూములు తమకు కావాలని శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జి చేయించడం తగదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కన్నారావు రాహుల్, అఖిల్, శీను, రాజ్‌కుమార్, కళ్యాణ్‌రామ్ పాల్గొన్నారు.



సనాతన ధర్మాన్ని ఆచరించాలి

త్రైత సిద్ధాంత విశ్వావసు నామ సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

త్రైత సిద్ధాంత విశ్వావసు నామ సంవత్సరం త్రైత శకం 47వ సంవత్సరం తెలుగు యుగాది క్యాలెండర్లను హుస్నాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, త్రైత సిద్ధాంత భగవద్గీత తెలుగు ఉగాది కాల సూచిక క్యాలెండర్ త్రైత శకం 47వను పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు సిద్ధాంతి మాట్లాడుతూ,సనాతన ధర్మాన్ని వెలుగులోకి తీసుకురావడమే మా ఉద్దేశం అన్నారు. ఆత్మజ్ఞానము తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు, ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి స్వామి వారు రచించడం జరిగిందన్నారు. ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ ప్రత్యేక అధికారి ఎంతో ఆసక్తిగా, ఇలాంటి సాంప్రదాయాలు పూర్వీకుల కాలంలో ఉండేది అన్నారు. ఈ కాల సూచికలో విషయాలను అడిగి తెలుసుకుని తెలుగు భాష కనుమరుగైపోతున్న సమయంలో స్వచ్ఛమైన త్రైత సిద్ధాంత భగవద్గీత మూడు మతాలకు అతీతంగా అందించిన, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, శివనారాయణ సింగ్, వెంకట్, సతీష్‌చారి, రాణి, రేవతి, కల్పన, క్షేత్రజ్ఞ పాల్గొన్నారు.



పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిరికొండ రమేష్ గుప్తాకు చెందిన రేషన్ షాప్ నెంబర్ 19 వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రతకార్డు లబ్దిదారులకు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఉగాది పండుగ చరిత్ర లిఖించదగ్గ రోజుగా నిలుస్తుందని దేశంలోనే తొలిసారిగా పేద్ద ప్రజల ఆహార భద్రతకు సిఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలతో పాటు మధ్య తరగతి ప్రజలకు ఉహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందన్నారు. సన్న బియ్యం పథకం కింద రాష్ట్ర జనాభాలో సుమారు 80శాతం ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. పేద ప్రజలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32మంది లబ్ధిదారులకు రూ.10లక్షల68వేల500ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ నారాయణ, తహసిల్దార్ కల్వల సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర మినియం వేజెస్ అడ్వైజర్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, ఎస్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయనేని సంపత్‌రావు, పరకాల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చల్లా చక్రపాణి, బాసాని శాంతరవి, చిందం రవి, బాసాని మార్కండేయ చింతల రవిపాల్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిద్ధార్థనగర్‌లో చోరీయత్నం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సిద్ధార్థనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి కొందరు గుర్తుతెలియ వ్యక్తులు చోరీకి యత్నించారు. సిద్ధార్థ నగర్‌కి చెందిన బాధితులు డాక్టర్ వి వెంకట రమణ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం బాధితుడు డాక్టర్ వెంకటరమణ లేచి చూడగా వారి ఇంటి గేటు తాళం కొల్లం పగలగొట్టి ఉందని, ఇంటిలోని మోటార్ సైకిల్ కనబడలేదని చూడగా వారి ఇంటి పక్క వారి ఇంటి వారు వారి కిటికీ గ్రిల్స్ తొలగించి కిటికీ తెరిచి ఉందని, కొన్ని వస్తువులు కనపడకుండా పోయాయని తెలిపారు. అదే పరిసప్రాంతంలో రెండు మూడు చోట్ల చోరీయత్నాలు జరిగాయని తెలిపారు. ఇట్టి విషయాన్ని వారు కాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి పరిశీలించారని తెలిపారు. ఈ విషయమై కాజీపేట ఇన్స్పెక్టర్‌ని వివరాలు కొరగా వారు చోరీ ప్రయత్నం జరిగిందని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బీసీ,ఎస్సీ,ఎస్టీ జాక్ ఆవిర్భావ సభకు వెళ్లిన డీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రైట్ సైడ్ రాజ్యసభ సాధన చేసి ఆవిర్భావ సభని విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా నడికూడ మండలం నుండి డి.ఎస్.పి నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాష్ట్ర నాయకులు చుక్క రత్నాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కన్వీనర్ మైదం రవి, మండల నాయకులు క్రాంతి రాజ్, తిరుపతి, రాజు, దిలీప్, ప్రవీణ్, జా నీ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీపీకి కడియం పరామర్శ

నవతెలంగాణ-ధర్మసాగర్


మండలంలోని దేవునూర్ గ్రామానికి చెందిన ధర్మసాగర్ మాజీ ఎంపిపి రాజుగారి రఘు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై అస్పత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం దేవునూర్‌లోని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అస్పత్రిలో చికిత్స అందించిన రిపోర్ట్సును స్వయంగా పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదిస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

నవతెలంగాణ-ఆత్మకూరు

పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైనా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)సందర్భంగా ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గ్ గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లింసోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం మతగురువు మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర నియమాలు పాటిస్తూ ఉపవాస దీక్షలు జరుపుకున్నామని, రంజాన్ మాసంలో ఎలాగైతే క్రమశిక్షణతో జీవనం సాగిస్తారో రంజాన్ అనంతరం కూడా దేవుని ఆరాధనతో పాటు దయా, కరుణ, సహృదయం, జాలి ఇతరులపై చూపిస్తూ క్రమశిక్షణతో జీవించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ ఆర్ సంతోష్ కుమార్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లింసోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పరస్పరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, దుఆ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి మాట్లాడుతూ అంద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టబోతున్న వక్ఫ్ బోర్డ్ బిల్లుని తెలంగాణ ముస్లిం సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలిపారు. వలి అధ్వర్యంలో వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నిరసన తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కటాక్షపూర్, మల్కపేట, అక్కంపేట, గుడెప్పహాడ్, పెంచికల పేట, పెద్దాపూర్ ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



హసన్‌పర్తి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుందని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో ముస్లిం లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథిగా పోరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు సందరాజు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ముస్లింల పండుగ రంజాన్ పురస్కరించుకొని ముస్లిం సోదరులు మసీదులో నమాజ్ చేసి ఒకరు ఒకరు ఆ లింగనము చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందువులతో కలిసి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

శాయంపేట : మండల కేంద్రలోని బీసీ కాలనీ సమీపంలోని ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మత గురువు అబ్దుల్లా సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం ఒకరినొకరు అలైబలై చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రాజ్మొహ్మద్, అంకూశావలీ, రఫి, సర్వర్ సాదిక్ కమురుద్దీన్ జమాలుద్దీన్ జానీసైదా పాష తదితరులు పాల్గొన్నారు.



హలో బీసీ..చలో ఢిల్లీకి తరలిన వెళ్లిన బీసీ సంఘం నేతలు

నవతెలంగాణ నయీంనగర్

బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన చేపట్టడంతో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ నేతృత్వంలో 200 మంది బీసీ నేతలు ప్రత్యేక రైలులో ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమనికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ జెండా ఊపి బీసీ సంఘం నేతలను కార్యోన్ముకుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, దూలం సిద్దయ్య, గుండగని వేణు, దేగల శ్రీనివాస్, జంపాల చంద్ర శేఖర్, వేముల మహేందర్, అరేగంటి నాగరాజు, కాసాగోని అశోక్, బంక సరళ, ప్రమోద, తెల్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బృందం

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బందం ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనేందుకు కాజీపేట నుండి సోమవారం బయలుదేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ, రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లు ఆమోదించింది. అయితే రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ల పెంపుదలను సుప్రీంకోర్టు పరిధి నుండి మినహాయించి రక్షించాలంటే వాటిని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బందం కాజీపేట్ నుండి బయలుదేరి వెళ్లారు. ఢిల్లీకి వెళ్లే ఈ బందంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్ కొలిపాక ప్రకాష్,చీఫ్ కోఆర్డినేటర్ వీరస్వామి , జె.శ్రీనివాస్ ,రాజ్ గోవిందు, పీ. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫకీర్ షావలి జాతర

నవ తెలంగాణ-ఎల్కతుర్తి

ఉగాది పర్వదినాన మండలంలోని దామర గ్రామంలో పకీర్ షావలి జాతరను హిందువులు ముస్లింలు కలిసి నిర్వహించే ఏకైక పండుగ ఫకీర్ షావలి జాతర ఉగాది రోజు గుట్ట పైన ఉన్న పకీర్ షావలికి జెండా కట్టి ముడుపులు చెల్లిస్తారు. స్థానిక ఎస్సై అక్కినేని తల్ల ప్రవీణ్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఏప్రిల్ 1, 2025

పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

పదవీ విరమణ పొందిన ఏరియా ఇంజనీర్ రామకృష్ణారెడ్డిని సోమవారం ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకష్ణారెడ్డి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన ఉద్యోగ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు టి.వెంకట రామరెడ్డి, ఏజెంట్ 1 గ్రూప్ జె.వెంకటరమణ, ఎజీఎం (ఐఈడి) ఎస్.జోతి, డీజీఎం (పర్సనల్) కావూరి మారుతి కేటీకే ఓసి-3 ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, డీసీఎం(సివిల్)రవి కుమార్, ఏరియా రక్షణ అధికారి జీఎల్ ప్రసాద్ పాల్గొన్నారు.



యువత సన్మార్గంలో పయనించాలి

తాడ్వాయి-2 ఎస్సై రాజేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

భవిష్యత్తు బాగుండాలంటే యువత సన్మార్గం ఎంచుకోవాలని, అందరూ సన్మార్గంలో పయనించాలని తాడ్వాయి సెకండ్ ఎస్సై రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని కాటాపూర్‌లో ఆ ఊరు విలేజ్ పోలీస్ ఆఫీసర్ పూజారి రమేష్ ఆధ్వర్యంలో యువతకు గ్రామ స్తులకు సైబర్ నేరాలు, మత్తు పానీయాలు, బెట్టింగ్ యాప్ల చెడు అలవాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, సైబర్ నేరగాళ వలలో విద్యావంతులే అధికంగా మోసపోవడం బాధాకరం అన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సఅప్ వీడియో కాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులని చేసే కాల్స్ వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు.రోడ్డు భద్రత నియమాలు పై, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు.




యువతకు ఉపాధి కోసమే 'రాజీవ్ యువ వికాసం'

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా నామమాత్రంగా పథకాలు అమలు చేశారని అన్నారు. రాష్ట్రం ఏర్పడి 10ఏండ్ల తర్వాత యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ రాజీవ్ యువ వికాస పథకం పారదర్శకంగా కలెక్టర్లు చైర్మన్‌గా ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అమలు చేస్తారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకారులతో మాట్లాడి బ్యాంకరులు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు.రాజీవ్ యువశక్తి ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ నెల ఐదో తేదీలోపు దరఖాస్తులు తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పారదర్శకంగా సబ్సిడీతో రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఆయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్ అప్పం కిషన్ బుర్ర కొమరయ్య అంబాల శ్రీనివాస్, ఎన్ ఎస్ సి ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్నాకర్, దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్, నాయకులు రంజిత్ మహేందర్ బీర్తి పథ్విరాజ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రూప్-1లో 28వ ర్యాంకు సాధించిన 'దానం'

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రస్థాయి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రూప్-1పరీక్షల ఫలితాల్లో మండలంలోని కొండాపూర్ గ్రామంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన దానం సమ్మయ్య రమ దంపతుల కుమారుడు దానం నవీన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంకు సాధించాడు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని స్థానిక పాఠశాలలో ప్రారంభించి,పదో తరగతి వరకు వేలేరు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అభ్యసించి, ప్రభుత్వ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్‌లో డిప్లమా ఉత్తీర్ణత సాధించి విద్యాజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ లో బీటెక్ పూర్తి చేశారు.టీజీపీఎస్సీ వెలువరించిన నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకొని నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన దానం నవీన్ కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. టీజీపీఎస్సీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 28 ర్యాంకు సాధించిన దానం నవీన్ కుమార్‌ను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ అభినందించారు.



బాల్ బ్యాట్మెంటన్ క్రీడను కాపాడాలి

బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివి రమణ

నవతెలంగాణ-గణపురం

బాల్ బ్యాట్మెంటన్ క్రీడను కనుమరుగు కాకుండా గ్రామాల్లో బతికించాలని బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ. అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో సబ్ జూనియర్స్. సీని యర్స్ క్రీడలు జరగగా వాటిని పరిశీ లించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. దీంతో గ్రామాల్లో బాల్ బ్యాట్మెంటన్ ఆడుతున్న క్రీడాకారులు బయటికి వస్తారన్నారు. ప్రభుత్వం బ్యాన్ బ్యాడ్మింటన్ క్రీడలను ప్రోత్సహించకపోవడంతో క్రీడాకారుడు గ్రామాల వరకే పరిమితమవుతున్నారన్నారు. భూపాలపల్లి జిల్లాలో దాదాపు 15 గ్రామాల్లో సబ్ జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ క్రీడాకారులు పెద్ద మొత్తంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి, సాంబయ్య, రవిని అభినందించారు. అనంతరం వివి రమణను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అయోధ్య శ్రీనివాస్ రెడ్డి. ఈశ్వర్ కుమార్. టి రవి, పి రవి. మోటపోతుల చందర్ గౌడ్ మామిడి శెట్టి రవీందర్. శివశంకర్. అంజద్. సతీష్. మల్లేష్ .సదయ్య. రాజయ్య. వెంకన్న. స్వామి. తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు సిరికొండ మధుసూదనాచారి పరామర్శ

సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిట్యాల వసంత సారయ్య తల్లి అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా వారి కుటుంబాన్ని సిరికొండ మధుసూధనాచారి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కార్మిక శాఖ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్, సిరికొండ అభిమాని చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేవలందించడంలో ముందంజ

ఆదర్శంగా నిలుస్తున్న తాడిచెర్ల పిఏసిఎస్

సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భూపాలపల్లి జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోందని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. సోమవారం పిఏసిఎస్ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు ఇప్ప మొండయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లుగా సిఈఓ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడారు ఇప్పటివరకు సంఘం లాబాల భాటలో జిల్లాలోనే నెంబర్ వన్‌గా నడుస్తుందన్నారు. ఈ ఖరీఫ్ లో 1985 మంది రైతులు 1.17.096 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేయగా రూ.27.29.90.544 కోట్లు ధాన్యం విక్రయించగా, సొసైటీకి రూ.37,47,072 లక్షల లాభం పొందినట్లుగా తెలిపారు.మును ముందు కూడా సంఘం అభివద్ధి కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ లు వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్,సుంకు రామన్న,పోట్ల రాజమ్మ, బానోతు సర్వీ నాయక్,కొప్సన్ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.



పేదలు కడుపునిండా భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్‌రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. అనంతనం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల డీఎం రాములు, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



పేద ప్రజల ఆకలి తీర్చేదే కాంగ్రెస్ ప్రభుత్వం

సన్నబియ్యం పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-రేగొండ

తెలంగాణ రాష్ట్రంలోని నిరు పేద ప్రజలకు ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పౌర సరఫరాల పంపిణీ కేంద్రం వద్ద ఆహార భద్రత కార్డు కలిగి పేద ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉగాది నుంచి ఆహార భద్రత ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినట్టు తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఉగాది పచ్చడి తాగారు. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులుఅందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సివిల్ సప్లయ్ అధికారులు,రెవెన్యూ అధికారులు, భరత్ రెడ్డి, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గడ్డం శ్రీకాంత్ కార్యక్రమంలో పాల్గొనగా, రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు, మేకల బిక్షపతి, పున్నం రవి, కొలెపాక సాంబయ్య, బొట్ల సుధాకర్, పట్టెం శంకర్, రవికుమార్, గండి తిరుపతి ,ఏనుగు రవీందర్‌రెడ్డి, మైస బిక్షపతి, బొజ్జం రవి, క్యాతం సదయ్య పాల్గొన్నారు.



ముస్లింలకు మంత్రి శ్రీధర్‌బాబు రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కింద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి బషీర్ గారి ఇంటికీ తేనీటి సోమవారం విందుకు హాజరైనా మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో కటోర ఉపవాస దీక్షలు చేశారని, రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలో మైనార్టీ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్‌బాబు వెంట కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు ఉన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో సోమవారం ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం పర్సనల్‌లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లు కి వ్యతిరేకంగా నిరసనలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాజకీయ నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యం వర్ధిల్లాలని, వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహ రించుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి మతిన్ ఖాన్ మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖురేషి మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,నాయకులు వామన్‌రావు వరప్రసాద్ వినపరెడ్డి గుడాల శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.



గణపురం : మండలం చెల్పూర్ గ్రామంలోని జామా మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ పండగ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అనంతరం అలాయి బలాయి తీసుకున్నారు. అక్కడినుండి గణపురం మండల కేంద్రం చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

రేగొండ : మండల కేంద్రంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చిన్న బస్టాండ్ కూడలిలోని ఈద్గాలో పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత గురువు ముస్లిం సోదరులతో పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరి కొకరు అల్లాయబలై తీసుకొని అలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసు కున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి అక్బర్, ఎండి రాజా సాహెబ్, ఎస్.కె అన్వర్, ఎండి రహీం పాషా, ఎండి తాజుద్దీన్, రాజా సాహెబ్, ఉమర్, ఇమ్రాన్, రజాక్, అఖిమ్, అక్రమ భాష తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసి భక్తిశ్రద్ధలు చాటుకున్న ముస్లింలు

నవతెలంగాణ-ములుగు

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ములుగు జిల్లాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలోని హనుమకొండ రోడ్డులోని ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ ప ర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ములుగు సీఐ వి శంకర్, ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు లో ఆధ్వర్యంలో ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రవీందర్ గౌడ్, ములుగు పట్టణాధ్యక్షుడు చింతల బిక్షపతి, బిసి జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పొడర్ల ఓం ప్రకాష్, ఇమ్మడి రాజు యాదవ్, ఇల్లవుల అశోక్ యాదవ్, రేవంత్ యాదవ్,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బానోత్ రవిచందర్

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా నివాసంలో, కాసిందేవిపేట గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్ నివాసంలో, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షర్ఫోద్దీన్, మండల మైనారిటీ అధ్యక్షులు షకీల్ నివాసంలో, మైనారిటీ జిల్లా నాయకులు కుతుబుద్దీన్ నివాసంలో, జాకారం గ్రామ కమిటీ అధ్యక్షుడు లాల్ పాషా నివాసంలో రంజాన్ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొన్నారు. వారి నివాసానికి మొదటి సారి వచ్చిన సందర్భంగా రవిచందర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి,మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రాజు యాదవ్ ,ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఓంప్రకాష్ ,మాజీ ఉప సర్పంచ్ ఏళ్లవుల అశోక్‌యాదవ్,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : రంజాన్ పండగను ముస్లింలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కాటాపూర్ మసీదు సదర్ (పెద్దమనిషి) అక్రమ్ హుస్సేన్, మౌల్ సాబ్ సుబహాన్, మౌజన్ సయ్యద్ రియాజ్, తాడ్వాయి మసీద్ ఇమామ్ అబ్దుల్ రెహమాన్ కుల పెద్దలు సయ్యద్ హుస్సేన్, ఎస్ కే మీరాన్, ముజఫర్ హుస్సేన్, ఎస్కే ముజాహిద్, జహీర్ వజీర్ ఎండి మైనుద్దీన్, ఎండి ఫయాజ్, జక్రియ ఖాన్, ముజ్జు, బాబుల్ బేగ్, సాజిద్ ఖాన్, ఎండి దిలావర్ ఖాన్, రఫిక్‌ల ఆధ్వర్యంలో 30 రోజులపాటు ఉపవాస ప్రార్థనలు చేసిన ముస్లింలు పవిత్ర రంజాన్ సందర్భంగా నూతన దుస్తులు ధరించి చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి సీతక్క, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, వివిధ పార్టీల ప్రముఖులు, నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.



గోవిందరావుపేట : రంజాన్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి హిందూ ముస్లిం క్రిస్టియన్ సోదరులు ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలై బలై తీసు కున్నారు.ఆయా గ్రామా లలోని మసీదులలో ముస్లిములు ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం మసీదు బయట పేదలకు బట్టలు పంపిణీ చేశారు.బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు తీయటి సేమియాను పంపిణీ చేశారు.

ఏటూరు నాగారం ఐటీడీఏ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఆకుల వారి ఘనపురం ప్రాంతంలో సోమవారం ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పర్వదిన శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ మాజీ జడ్పీ చైర్పర్సన్ నాగజ్యోతి ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సునీల్ కుమార్ ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ తోపాటు నాయకులు తుమ్మ మల్లారెడ్డి కిరణ్ తదితరులు ఈద్గా మైదానానికి వెళ్లిముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రూప్-1 ర్యాంకర్‌కు ఏఎస్పీ సన్మానం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని మానసపల్లికి చెందిన ధైనంపల్లి ప్రవీణ్‌కుమార్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో 105వ ర్యాంకును సాధించాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ తన కార్యాలయంలో సోమవారం ప్రవీణ్‌ను ఘనంగా సత్క రించారు. ఉన్నత పదవుల్లో చేరి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలుపగా ప్రవీణ్ ఏఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు. ప్రవీణ్‌ను గ్రామస్తులు ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.



ములుగు : ఏటూరునాగారం మండల కేంద్రములోని మానసపల్లికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ కుమార్ ను సోమవారం తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్‌వర్మ, నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు, డివైఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రి దినాకర్ తదితరులు పాల్గొని శాలుతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఉద్యోగాన్ని సాధించుకొని కుటుంబాన్ని మంచి స్థాయిలోకి తీసుకువెళ్లాలని వారు కోరారు.

వనదేవతలను దర్శించుకున్న నిజామాబాద్ ఎస్పీ

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం వనదేవతలను సోమవారం నిజామాబాద్ ఇన్చార్జి సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కూన ఆనందరావు, హైదరాబాద్ సెక్రటేరియట్‌లో విధులు నిర్వహిస్తున్న కమాండెంట్ పుట్ట దేవరాజ్ లు కుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించు కున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆదివాసి సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే, బెల్లం (బంగారం) సమర్పించి ప్రత్యేక ముక్కలు చెల్లించారు. అనంతరం ఎండోమెంట్ అధికారులు పూజారులు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించి,వనదేవతల ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధమైన స్వామి, రమేష్, వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



యువకులలో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాం

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత క్రాంతి అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్ మరియు సామాగ్రి టీషర్ట్‌ను క్రాంతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ క్రీడాభివృద్ధి కోసం ప్రతి రోజు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అవసరమైన సామాగ్రిని అందిస్తూ లక్ష్యం దిశగా పయనిస్తున్నామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య లు నిరంతరం క్రీడాభివద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. వారి సాయంతో క్రికెట్ కిట్టు ఈరోజు అందిస్తున్నామని పేర్కొన్నారు. యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యపడుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, గెలిచిన వారు మరింతగా రాణించడానికి, ఓడిన వారు గెలుపుకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

నవతెలంగాణ-ములుగు


జాతీయ సాహిత్య పరిషత్, ములుగు జిల్లా రామప్ప సాహితీ సమితి ఆధ్వర్యంలో సోమవారం ములుగలో సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అత్యంత వైభ వోపేతంగా స్థానిక రామాలయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించారు. కొండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం గౌరవ అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాసాచారి, గౌరవ సలహా దారులు దుర్గం సూరయ్య, రామప్ప సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి హమీద్ హాజం´య్యారు. కొండ్లె శ్రీనివాస్ మాట్లా డుతూ పరదేశుల ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని విడనాడి మన ఈ కొత్త సంవత్సరం ఉగాది పండుగ భారతీయ సంస్కృతి సాంప్రదా యాలను అద్దం పట్టేలా ప్రకృతిలో మార్పు, షడ్రుచుల సమ్మేళనంతో కష్టం, సుఖం, బాధ, ఆనందం, సంతోషాలు అన్ని కలగలిపిన మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది అన్నారు.అనంతరం గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు పండితులు తమ తమ కవిత్వాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో అనంతరం చక్రవర్తుల కేశవాచారి(దాతలుగా) వారి అమ్మగారైన సుశీలమ్మ జ్ఞాపకార్థం కవులను శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ భూపాలపల్లి, ములుగు జిల్లాసహ కార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి, మహర్షి విద్యా సంస్థ ల కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి ,ప్రముఖ కవులు బైకని రాజు, కొత్తపల్లి పోషన్న చుంచు రమేష్, వేములపల్లి కుమారస్వామి,ముడుంబై ప్రవీణ్,చల్లగురుగుల రాజు వర్ధన్ , సూరం అనిల్, లెనిన్ పోతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణసింగ్ దంపతులకు సత్కారం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ సోమవారం పదవి విరమణ పొందుతున్న గుగులోత్ నారాయణసింగ్, తారబాయిల పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని వారిని శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి, యూత్ నాయకులు ప్రభు,ప్రతాప్‌సింగ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం ఏప్రిల్ 01, 2025
www.navatelangana.com

సీపీఎం జాతీయ మహాసభల ప్రతినిధిగా జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



2 నుండి 6 వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో ఐదు రోజులపాటు నిర్వహించే2025 సీపీఎం జాతీయ మహాసభల ప్రతినిధిగా సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఎన్నిక కావడం జరిగింది. జాతీయ మహాసభలకు కనుక రెడ్డి ప్రతినిధిగా ఎంపిక కావడం పట్ల పార్టీ శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషిలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ మధురైలో జరిగే జాతీయ మహాసభలకు దేశంలో అన్ని రాష్ట్రాల నుండి ప్రజా ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహించిన నాయకత్వం ఈ మహాసభలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో ప్రపంచంలో జరుగుతున్న సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులతో పాటు సామ్రాజ్యవాదులు చేస్తున్న దోపిడీపై చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న, ఇతర దేశాల మీద దాడులు చేసి వనరులు దోచుకోవాలని పద్ధతి వ్యతిరేకంగా ఈ మహాసభలు తీర్మానం చేయడం జరుగుతుందన్నారు.

దేశంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్యం, వ్యవసాయ రంగ అభివృద్ధి, దళిత, గిరిజనుల సమస్యలు, ఆదివాసులు హక్కులు, రాష్ట్రాల హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ ఇలాంటి సమస్యలపై చర్చించి దేశవ్యాప్తంగా సీపీఎం బలోపేతం చేసి ప్రజలకు అండగా ఉండే విధంగా మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు.

విడిసి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో

హైస్కూల్ ఆవరణలో విడిసి అధ్యక్షులు వంగ మురళి అధ్యక్షతన సోమవారం గ్రామ అభివృద్ధి నూతన కమిటీ ఎంపిక సాధన సామాజిక సేవ సంస్థ సలహాలు సూచన సహకారంతో ఏర్పాటు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీకి నూతన విడిసి కార్యవర్గం , గౌరవ అధ్యక్షులు ఓద్ది మల్లేశ్వర్ , అధ్యక్షులు బోయిని రమేష్, ప్రధాన కార్యదర్శి కేలపు లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారి ఓద్ది ఆంజనేయులు , సాధన సామాజిక సేవ సంస్థ ప్రతినిధి చెన్నూరి మల్లేశం , ఉపాధ్యక్షులు ఏదునూరి నాగరాజు, కుంటి మహేందర్ , కార్యదర్శులు బిట్ల శ్రీనివాస్, పడిదే కిషన్, కేమిడి నాగరాజు , సోషల్ మీడియా సమన్వయకర్త పల్లపు కార్తీక్ , కార్యవర్గ సభ్యులు బెజ్జం అశోక్, జాగిళ్లపురం నరసింహులు, ఆకుల రవి,తూటి వెంకటేశం, రాగ్గల్ల ఉపేందర్, మేడ తిరుమలయ్య, కడకంచి యాకయ్య, కుంటి రామచందర్ గట్టగళ్ళ రమేష్ , సమన్వయకర్తలు కేమీడి బిక్షపతి, మహేశ్వరం భృగుమహర్షి, గవ్వల మల్లేశం, మల్గ శ్రీశైలం,ఏదునూరి వీరన్న, వంగ మురళి విడిసి అధ్యక్షులు బోయిని రమేష్ మాట్లాడుతూ గ్రామ పురప్రముఖుల అభివృద్ధి ప్రదాతల విడిసి సభ్యుల సలహాలు సూచనలతో గ్రామ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తానని అభివృద్ధి పనుల నిమిత్తం సంబంధిత నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అటి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం శ్రీనివాస్, దయ్యాల సత్యనారాయణ, ప్యాట రవి, బుర్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, పడిదే రాజశేఖర్, నీలం రమేష్, వంగ ఉప్పలయ్య, ఓడపల్లి శ్రీధర్, నీలం(పోస్ట్) సత్యనారాయణ, ఓడపల్లి రమేష్ , నీలం సత్యనారాయణ, బాలరాజు ధనరాజ్ పాల్గొన్నారు.



సద్గుణాలకు నెలవు రంజాన్ పండుగ

నవతెలంగాణ-బచ్చన్నపేట

సద్గుణాలకు నెలవు రంజాన్ వేడుక కావడంతో సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని మసీదులలో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. రంజాన్గ్ పండుగ రోజున గ్రామాలలోని నిరుపేద ముస్లింలకు పలువురు దానధర్మాల్ను చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

లింగాలఘనపురం : పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఏదునూరి వీరన్న తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ పండుగ మీ జీవితంలో కొత్త వెలుగును నింపి, కుటుంబంలో శాంతిని తీసుకురావాలని కోరుకుంటూ ముస్లింలు, మత పెద్దలు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

వేసవిలో ప్రజల దాహన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వర్ధన్నపేట ఎసిపి అంబటి నర్సయ్య అన్నారు. సోమవారం మండలంలోని బమ్మెర బస్టాండు వద్ద ఫ్రెండ్స్ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ తో కలిసి ఎసిపి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపి నర్సయ్య మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు యువత ఐక్యంగా ఉండాలని సూచించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసేందుకు, వేసవి దాహన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు ఆదర్శమన్నారు. దేశ భవిష్యత్తుకు యువత కీలకమని తెలిపారు. సేవా కార్యక్రమాలకు భాగస్వాములయ్యే యువత సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రజలను చైతన్యం చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలతో అనేకమంది మోసపోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడిచినప్పుడే యువతకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ పరపతి సంఘం సభ్యులు జంపాల రాజు, పెంతల సోమన్న జి రవి, పి అశోక్,ఏ అశోక్ డి అశోక్, బి పరశురాములు,ఎన్ భీమ, ఏ రవి,జే సంపత్,డి నరేష్, కే సురేష్, డి ఉపేందర్, బి మల్లేష్, జి శ్రీనివాస్, బి మదన్,బి అశోక్ గ్రామస్తులు ఎం ప్రశాంత్ ఆర్ సోమేశ్వర్, ఎం బుజెందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి సింహాసనం బహుకరణ

ఆలయ ఇన్చార్జి ఈవో మోహన్ బాబు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వల్మిడి లోగల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి సోమ వారం ఆ గ్రామానికి చెందిన పెద్దోజు సత్తయ్య చారి జ్ఞాప కార్థం పెద్దోజు నాగరాజు చారి, పెద్దోజు వీర బ్రహ్మ చారి, పెద్దోజు రమేష్ చారి సిం హాసనాన్ని బహుకరించారని ఆలయ ఇన్చార్జి ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం దాతలు సహకరించాలని సూచించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నఆలయంలో వస్తువుల బహూకరణకు దాతలు సహకరించాలన్నారు.

జర్నలిస్ట్ ను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



నియోజకవర్గ కేంద్రంలో ఓ దిన పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న జిలుకర తిరుమల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి. ఆసుపత్రిలో చికిత్స అనంతరం. జర్నలిస్ట్ కాలనీలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుం టుండగా సోమవారం ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు పరామ ర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, మండల నాయకులు గడ్డం యాక సోమయ్య, నరమాస రమేష్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్. మాదాసు హరీష్, గోనె మహేందర్ రెడ్డి, పోగు శ్రీనివాస్, మేడారపు సుధాకర్. బండిపెల్లి మనమ్మ పాల్గొన్నారు,

ముస్లింల సంక్షేమానికి కృషి

మజీదుల అభివృద్ధికి చర్యలు
ఈద్గాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రార్థనలు
ఘనంగా రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి



ముస్లిం, మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల ఈద్గాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైన మాసం అని తెలిపారు. అందరిలో సోదర భావాన్ని పెంపొందించేందుకు రంజాన్ మాసం దోహదపడుతుందని తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసం అని తెలిపారు. మతసామరస్యానికి రంజాన్ మాసం దోహదపడుతుందన్నారు. మత విభేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పవిత్రమైన మజీదుల అభివృద్ధి కోసం, ప్రహరీ గడల నిర్మాణాల కోసం, ఈద్గాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముస్లింలందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి లో గల మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం, ఎండి నజీర్ ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకల సందర్భంగా ఈద్గాలో ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు ఎండి మదర్, ఎండి సలీం, ఎండి సలాం, ఎండి ఇమామ్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు బైకానీ ఐలేష్ యాదవ్, బండిపెల్లి మన అమ్మ, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు పెనుగొండ రమేష్, ముస్లిం నాయకులు ఎండి యాకూబ్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

ముస్లిం సోదరులు అత్యధికంగా ఆరాధించే రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏడు లక్షల రూపాయలతో చేపట్టే అసురఖానాకు భూమి పూజ చేయడంతో పాటు మండలంలోని రామవరం గ్రామంలో ఈద్గా అభివృద్ధికి మూడు లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే పనులకు ఆమె భుజం పోయే చేశారు. అనంతరం మసీదులో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ ముస్లింలు బాయి భాయ్ అంటూ కలిసిమెలిసి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బస్టాండుకు మైక్ సెట్ బహూకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల బస్టాండ్ కు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సోమవారం మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా గంటా రవీందర్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి బస్సు వేళలు, బస్సుల రూట్లను మైకు ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. బస్టాండుకు మైక్ సెట్ అందించాలని కంట్రోలర్ కోరడంతో స్పందించానని రవీందర్ తెలిపారు. బస్టాండును పునర్ ప్రారంభించడంతో బస్సులు బస్టాండ్కు రావడం వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిందని తెలిపారు. బస్టాండులో ఐదు ఫ్యాన్లను, చూపులైట్లను, ప్రయాణికులు కూర్చోవడానికి ఎనిమిది బెంచీలను గతంలో అందించామని తెలిపారు. ప్రయాణికుల కోసం బస్టాండ్ లో టీవీ ఏర్పాటు చేసేందుకు దాతలు సహకరించాలని కంట్రోలర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మేకల లింగారెడ్డి, మహాత్మా హెల్పింగ్ హాండ్ సభ్యులు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, సభ్యులు తండ మల్లయ్య, దోపతి రాంరెడ్డి, శీల లింగయ్య, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం ఉగాది పండుగ నెల్లుట్ల ఫౌండేషన్ లక్ష్మారావు అనసూయమ్మల కళాపీఠంలో, నెల్లుట్ల రవీందర్ రావు అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన పెండెం సత్యనారాయణ పాల్గొన్న ఈ సభలో, శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పఠన కార్యక్రమమును శ్రావ్యంగా, వేదపండితులు డాక్టర్ బిట్కూరి శేషుకుమార్ నిర్వహించగా, వారు ప్రతి అంశాన్ని వివరించారు. కవిసమ్మేళనము కార్యక్రమ సమన్వయం ప్రముఖ సాహితీ వేత్త గంగరాజు శ్రీనివాస్ రావు చేపట్టగా, అందు 20 మందికి పైగా సుప్రసిద్ధ కవులు పాల్గొని తెలుగు సంవత్సరాది ఉగాది పై అద్భుతమైన కవితాగానం చేశారు. ప్రముఖ గాయకులు జనగామ శంకర్,పన్నీరు రాజు బ్రాహ్మణపల్లి అశోకు ఆలపించిన గేయాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన ప్యాట ముత్తయ్య కుటుంబాన్ని సోమవారం ప్యాట రవి పరామర్శించి, వారి కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేశారు. వారితోపాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి వీరన్న, గట్టగల్ల యాదగిరి, గట్టగల్ల మల్లయ్య, గట్టగల్ల దేవయ్య, టంగుటూరి నర్సయ్య, గట్టగల్ల సంజీవ, వేముల శ్రీను, రాగల్ల సత్యనారాయణ, యూత్ కడవేరుగు ప్రవీణ్, గట్టగల్ల అనిల్ కుమార్, బర్రె మల్లేష్, గట్టగల్ల అనిల్, రాగల్ల బంగారి పాల్గొన్నారు..

నేడు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేడు నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నారని పాలకుర్తి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా నేడు మంగళవారం నియోజకవర్గంలోని పెద్ద వంగర మండలం చిన వంగరలో ఉదయం 10 గంటలకు, తొర్రూరు మండలంలోని నాంచారి మడూరులో ఉదయం 10:30 గంటలకు, రాయపర్తి మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఉదయం 11:30 గంటలకు రాయపర్తి మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. పాలకుర్తి మండలం శాతాపురంలో మధ్యాహ్నం రెండు గంటలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తారని, కొడకండ్ల మండలం ఏడునూతులలో మధ్యాహ్నం 3 గంటలకు, దేవరుప్పుల మండలం నిర్మల లో సాయంత్రం నాలుగు గంటలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సన్న బియ్యం పథకం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, కాంగ్రెస్

ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గాల వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీత నగర్‌లోని ఖబరస్థాన్ వద్ద ఈద్గా ప్రార్థన మందిరంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డి.సి.పి. రాజమహేంద్రనాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, టి.ఎం.జి.ఓ. అధ్యక్షులు ఖాజాపాషా, కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ముస్లిం తార తామ్య భేదాలు లేకుండా కలిసి ఉండడం సంతోషమన్నారు.

జనగామ కలెక్టరేట్ : రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఈద్గా వద్ద ముస్లింలకు జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇతర నేతలు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకులు జమాల్ షరీఫ్, జాఫర్ షరీఫ్, హర్షద్, అజార్, ముజ్జు , ఇస్మాయిల్, అజమ్, కాంగ్రెస్ నాయకులు కడారు ప్రవీణ్ కుమార్, మచ్చ ప్రవీణ్, బక్క శ్రీనివాస్, మధు గౌడ్ ,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బైరగోని రఘుగౌడ్, బనుక ప్రభాకర్, రాజు గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనగామ బ్లాక్ కాంగ్రెస్‌లో జూలకటక

రెండు వర్గాలు - ఇద్దరు అధ్యక్షులు

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జనగామ బ్లాక్ లో నాయకులు, కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయారు. వర్గానికు అధ్యక్షుడిని ఎన్నుకొని ముందుకు సాగుతున్నారు. ఇద్దరు అధ్యక్షులు కూడా మాజీ ఎంపీటీసీలే. ఒకే సామాజిక వర్గానికి చెందినవారే. అధిష్టానం ఆశీస్సులు నాకే ఉన్నాయంటే నాకే ఉన్నాయంటూ ప్రకటించుకుంటుండడంతో పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నాయి. దాదాపు దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. కానీ అదే సమయంలో బ్లాక్ కాంగ్రెస్ లో ఏర్పడ్డ లుకలుకలు బయట పడుతున్నాయి. ఇంతకు ముందు జనగామ మండలంలోని చౌడారం-మరిగడి మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య గౌడ్ జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతుండేవాడు. కొద్దికాలం క్రితం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి యశ్వంతపూర్- చీటాకోడూర్ మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ ను జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికిని ఇరువురు నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చెప్పుకుంటూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ స్థానిక ఆర్ అండ్ బి అతి గృహం వద్ద బాధితులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన కార్యక్రమంలో దూడల సిద్ధయ్య గౌడ్ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పేర్కొంటూ ప్రకటన జారీ చేశారు. ఇరువురు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూడా ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారే. మెరుగు బాలరాజ్ గౌడ్ ఇంతకుముందు యశ్వంతపూర్ గ్రామ సర్పంచిగా, యశ్వంతపూర్-చీటాకోడూర్ గ్రామాల ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. దూడల సిద్ధయ్య గౌడ్ కూడా చౌడారం-మరిగడి ఎంపిటిసిగా పనిచేశారు. ఆయన భార్య అరుణ చౌడారం సర్పంచ్ గా పనిచేసి ఉన్నారు. మెరుగు బాలరాజు గౌడ్ ప్రతాప్ రెడ్డి అనుచరుడుగా కొనసాగుతుండగా దూడల సిద్ధయ్య గౌడ్ మరో వర్గానికి అనుచరుడుగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాబోయే కాలమంతా స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికల సమయం కావడం గమనార్హం. విషయంలో పార్టీ అధిష్టానం స్పష్టమైన ప్రకటన చేయాలని కార్యకర్తలను కోరుతున్నారు.

సామాజిక చైతన్యంలో కవులే కీలకం

డా.పోరెడ్డి రంగయ్య కవి

నవతెలంగాణ-జనగామ

సమాజంలో నెలకొన్న సమస్యలపై కవులు తమ కవితల ద్వారా ఎప్పట 'కప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ ,ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడం ,ద్వారా సమస్యల సాధకులుగా మారాలని ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అన్నారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ శాఖ జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాల లో ఆదివారం నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనం కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు పెట్టడం అభినందనీయమని , జనగామ గడ్డ కవిత్వాలకు ,కవులకు పెట్టింది పేరని , అభ్యుదయ సాహిత్యం ,జానపద సాహిత్యం , పౌరాణిక సాహిత్యాలు అనేకం ఈ ప్రాంత కవులనుండి వచ్చాయని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ,తమ కవితల ద్వారా ప్రజలలో,ప్రభుత్వాలలో ఆలోచనలు రేకెత్తించి ,సమస్యలు సాధన అయ్యేలా కృషి చేయాలని ,తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ కదిలించింది కవులు ,కళాకారులు ,సాహిత్యమని అన్నారు. ఈ సామాజిక సమ్మేళనంలో 42 మంది కవులు వివిధ సామాజిక అంశాలను తీసుకుని చెప్పిన కవితలు ఆహుతులను అలరించాయి ,ఆలోచింపజేశాయి.కవి సమ్మేళనం అనంతరం కవితాగానం చేసిన 42 మందిని ఉచిత రీతిన సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా గుండె కనకయ్య, లక్ష్మణ్ గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ ,జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి ,శ్రీహరి ,యాదవ రెడ్డి ,వివిధ మండలాల బాధ్యులు శ్రీనివాస్ ,వనం నర్సింహులు ,రాజమల్లు నవీన్ దామోదర్ రెడ్డి తదితరులతో పాటు కొలిపాక బాలయ్య ,పానుగంటి రామ్మూర్తి ,సదానందం ,,శ్రీనివాస రావు ,శేషుకుమార్ ,స్వరూప ,ఉమాదేవి ,మంజుల ,రాజు ,జైపాల్ రెడ్డి ,నిమ్మ రామ్ రెడ్డి తదితర కవులు పాల్గొన్నారు.





పేదల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం..!

ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ -మరిపెడ

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని, అందులో భాగంగానే బంజారుల గోల్ గోలి లంబాడి, బంజారా భాష రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఇటీవల రాష్ట్ర శాసనసభలో చర్చించి ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయటం హర్షనీయమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గోర్ గోలి భాషను గుర్తించిన సందర్భంగా సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రామచంద్రు నాయక్ మాట్లాడుతూ.. గోరు బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం తెలంగాణ అసెంబ్లీలో చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. భాష హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్రంలో 40 లక్షలు, దేశంలో 15 కోట్ల మంది బంజారాలు సంతోషంగా ఉన్నారని, సీఎంకు బంజారా సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ నాయక్, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గండి వీరభద్రం, అలువాల ఉపేందర్, కొండం దశరథ, బొడ్డు వెంకన్న, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, జర్పుల విజయ్, రవికాంత్, జాటోతు సురేష్, బల్లెం రవి, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి : సీఐ

నవతెలంగాణ-తొర్రూరు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ గణేష్ అన్నారు.

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రములో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్, యువ కవి, పున్నమి వెన్నెల ఫేం, సైబర్ యోధుడు చిర్ర సతీష్ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో సిఐ గణేష్ సైబర్ నేరాలపై యుద్ధం, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం, సైబర్ నేరాల నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఐ గణేష్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కొద్ది (ఆన్ లైన్ మోసాలు) సైబర్ మోసాలు పెరుగుతున్నాయి అని, ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలనీ అన్నారు. ఇప్పుడు సైబర్ మోసాలు దేశానికి సరికొత్త సవాల్ గా నిలిచాయని, సైబర్ మోసాల వల్ల ఎంతో మంది ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నారని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని నివారించడం సాధ్యం అని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకూడదని, అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయవద్దు అని ఆయన అన్నారు.మహబూబాబాద్ జిల్లా సైబర్ యోధుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం చిర్ర సతీష్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో ఎవరిని గుడ్డిగా నమ్మవద్దు అని అపరిచిత వ్యక్తులకి ఆధార్ కార్డు నంబర్,బ్యాంకు ఖాతా వివరాలు,పాన్ కార్డు నంబర్,ఎటిఎం పిన్ నెంబర్ ఎవరికీ తెలుపొద్దు అని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వ్యాపార ప్రకటనలు నమ్మవద్దు అని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలనీ ఆయన తెలిపారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయింది కూడా ఎక్కువగా చదువుకున్న వారే కావడం చాలా బాధాకరం అని అన్నారు. సైబర్ నేరాల వల్ల భారత దేశం ఏడాది కి వందల కోట్లు నష్టపోతుంది అని, ఈ సైబర్ నేరాల నుండి బయటపడడానికి అవగాహనే సరైన పరిష్కారం అని, సైబర్ నేర రహిత భారత దేశం కోసం అందరూ కృషి చేయాలని చిర్ర సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ ఉపేందర్ , రాంజీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజాధర్నా ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల



చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేయాలని ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ లో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నా ను జయ ప్రదం చేయాలని అ పార్టీ మండల నాయకులు గౌనీ.భద్రయ్య,మాజీ సర్పంచ్ కుసిని. బాబురావు లు కోరారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో హైదరాబాదు లో జరిగే ధర్నా కు సంబంధించిన గోడ పత్రిక ను సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్తీస్ గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్ ల పేరిట హత్య గావించి, ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టారని, నేడు అటవీ సంపదను ఆదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండి ఆదివాసులను గెంటివేయడానికి ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిందని,దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గౌనీ మల్లేశం,వై.శ్రీనివాస్, కృష్ణయ్య, సిహెచ్ రాములు, శ్రీరాములు,పుల్లయ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఉద్యోగస్తులను సోమవారం గ్రామస్తులు,యువకులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాలువా లను కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పేదరికంతో ఉన్నప్పటికీ దళిత, గిరిజన సామాజిక వర్గానికి చెందిన యువకులు పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువులు సాధించడం అభినందనీయం అన్నారు

గ్రంథాలయం ఏర్పాటు కు గ్రామస్థుల తీర్మానం

పినిరెడ్డిగూడెం గ్రామంలో నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా, వివిధ రకాల ఉద్యోగాల పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షల పుస్తకాలు, దినపత్రికలు ఉండే విధంగా అన్ని రకాల పుస్తకాలతో ఉద్యోగులు, దాతలు, గ్రామస్థులు, యువకులు, మహిళల సహకారం తో గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు వి.రాములు, లలితమ్మ వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, నరసింహ,మల్లేశం, తులిస్య,కొండయ్య వీరన్న,వెంకన్న,నాగమణి, యువకులు కొండయ్య, రవి,నవీన్, శ్రీను, అనిల్, మహేందర్, సురేష్, బిక్ష పతి,రాంబాబు,నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెళ్ల యాదవరెడ్డి అన్నాడు. సోమవారం మదనతుర్తి గ్రామంలో గోపగాని డిష్ యాకన్న కు యాక్సిడెంట్ అయ్యి ఇబ్బంది పడుతుంటే పరామర్శించారు. ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని పార్టీ హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొని ఏ ఆ పది సంపద వచ్చిన మీకు ఎప్పటికీ అందుబాటులో ఉండి మేము నన్ను కాపాడుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆరి గ్రామంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి ఎండి మౌలానా మురళి జగన్ గౌడ్ పాల్గొన్నారు.

మతాలు వేరైనా మనుషులంతా సమానమే..!

సోదరభావంతో అందరు కలిసి ఉండాలి
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్
ఘనంగా రంజాన్ వేడుకలు







నవతెలంగాణ -మరిపెడ

మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనని, సమాజంలో ఒకరికొకరుచేయూతనందించుకుంటు ముందుకు సాగితేనే దేశ భవిష్యత్ బాగుంటుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినం సందర్భంగా మరిపెడ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. అంతే కాకుండా తన గెలుపులో భాగస్వాములైన ముస్లిం సోదరులకు తన చేతనైనంత సాయం అందిస్తానని, అందులో భాగంగానే మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నూతన మసీదు కోసం 130 గజాల స్థలం హౌసింగ్ డిపార్ట్మెంట్తో మాట్లాడి కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా మరో 50 గజాల కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. మరిపెడ మండలంలోని ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు వచ్చే రంజాన్ లోపు మున్సిపల్ కేంద్రంలో షాది ఖానా, లేదా ఖబ్రస్తాన్ ప్రహరీ ఏదో ఒక నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని గ్లోబల్ పాఠశాలలో మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ దావత్ కార్యక్రమానికి హాజరై సేమియా, విందు ఆరగించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద మౌలానా బదీ ఉజ్జమా, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేదబోయిన ఐలమల్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మూడు మండలాల ఇంఛార్జి కాలం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గండి వీరభద్రం, అలువాల ఉపేందర్, కొండం దశరథ, బొడ్డు వెంకన్న, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, జర్పుల విజయ్, మైనార్టీ నాయకులు అజీజ్, సర్వర్, యాకుబ్ పాష, యువనాయకులు కుడితి నర్సింహారెడ్డి, రవికాంత్, జాటోతు సురేష్, బల్లెం రవి, తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక రంజాన్
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి

తొర్రూరు : పవిత్రమైన రంజాన్ పర్వదిన సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న వారు మత సౌహార్దాన్ని ప్రదర్శిస్తూ, అందరితో ఆధ్యాత్మికంగా కలిసిపోయారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ అనేది త్యాగానికి, ఉపవాసానికి, దయా కరుణలకు ప్రతీక అని అన్నారు. ఈ పవిత్రమైన నెలలో మనం ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకోవాలనీ, మత, కుల, భాష భేదాలు లేకుండా మనం అన్నదమ్ముల వలె అందరూ శాంతిగా, ఆనందంగా ఉండే సమాజం మన లక్ష్యం అన్నారు. ముస్లిం సోదరులు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములై ఉండటం గర్వకారణమని రంజాన్ మీ జీవితాల్లో శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు. అనంతరం ముస్లిం పెద్దలను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి అభివృద్ధి అవసరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

బయ్యారం : ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను మండల కేంద్రంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం సోమవారం రంజాన్ సందర్భంగా మండల కేంద్రంలోని అల్ హూదా మసీదులో సామూహిక ప్రార్థనలకు ముస్లింలంతా వేదిక ఏర్పాటు చేసుకొని, కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున ప్రార్థనలకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం, సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు. ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ ఈ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.

నెల్లికుదురు : ముస్లిం సోదరులు మండలంలోని వివిధ మసీదు లో ప్రార్థన నిర్వహించి ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. సోమవారం ప్రార్థనలో ముఖ్యఅతిథిగా ఎస్సై చిర రమేష్ బాబు, మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వేకువ జామున లేచి తలంటు స్నానాలు చేసి 31 రోజు ఉపవాసాలు చేసి ప్రార్థనలను నిర్వహించారు అల్లా అందరిని చల్లగా ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరారు. కొంతమంది ముస్లిం సోదరులు డబ్బులను నూతన వస్త్రలను పేదలకు అందించారు. ఈ కార్యక్రమంలో జోహార్ పాష సుభాను యాకు పాష రాహుల్ పాషా అస్గర్ అలీ తో పాటు మురళి కొంతమంది పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

అఖిలభారత రైతు కూలీ సంఘం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని అఖిల భారత రైతు పోలీసులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలం వెంకన్న డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8 వ తారీఖున సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదు లోనీ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గోడ పత్రికలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ,,చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసులు పై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. బహిరంగ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు మావోయిస్టులు నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాల్సిన అవసరం ఉంది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్టు విధానాలకు నిరసనగా లిఏప్రిల్ 8న జరిగే మహాధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు మేధావులు రచయితలు కవులు కళాకారులు ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం కు హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనకు ఎండగట్టాలని కోరారులి ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమో నాయకులు లింగన్న గుజ్జు దేవేందర్ సామ పాపయ్య బట్టు చైతన్య పర్వత కోటేష్ ప తెలబోయిన లక్ష్మయ్య పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ఆపరేషన్ కాగర్ ను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఊడుగుల లింగన్న అన్నారు సోమవారం మండలంలోని అమ్మపురం గ్రామంలోన్యూ డెమోక్రసీ పోస్టర్లు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని చత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతిసహననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో . భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నా ను జయప్రదం చేయాలని అన్నారు. ఆదివాసీల జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాల విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారు.ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని వారన్నారు. ఆదివాసీల హక్కు అయినా ఐదవ షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని హతమారుస్తున్నాయని వారి సంపదను దోచుకుంటున్నాయని ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారు. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దొనికే ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఏసోబు,లక్ష్మి నారాయణ, ఉప్పలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర ,కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వక్స్ బోర్డ్ సవరణ బిల్లు పై ముస్లింల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-గూడూరు



నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింల నిరసన

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వక్స్ బోర్డ్ సవరణ బిల్లుపై గూడూరు మండల ముస్లింల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మసీదులో ప్రత్యేక ప్రార్ధనల అనంతరం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ముస్లింలను అనగదొక్కడానికి వివిధ రకాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు. భారతదేశంలో చాలా రకాల సమస్యలు ఉన్నప్పటికీ వాటన్నిటిని పట్టించుకోకుండా కేవలం ముస్లింలను అనగతొక్కడానికే ప్రయత్నం చేయడం సరైనది కాదని హెచ్చరించారు . వక్స్ బోర్డు సంబంధించిన అన్ని రకములైన హక్కులు ముస్లింలకు మాత్రమే చెందుతాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా వక్స్ బోర్డ్ లో ఉన్నటువంటి భూములను బిజెపి ప్రభుత్వం లాగేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దాంట్లో భాగంగానే సవరణ బిల్లుతో ముస్లింలకు సంబంధించిన వారిని కాకుండా మిగతా కులాల వారిని కూడా బోర్డులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని సరేంది కాదన్నారు . భారతదేశంలో వివిధ కులాలకు చెందిన బోర్డులు ఉన్నాయి .వాటిలో వేరే కులాలకు సంబంధించిన వ్యక్తులను భాగస్వామ్యం చేయకుండా వదిలేసిన బిజెపి ప్రభుత్వం కేవలం వక్ఫుర్డ్ సవరణ బిల్లుతో ముస్లింలను అనగదొక్కే ప్రయత్నం కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సలీం ఖదీర్ ఖాసీం యాకూబ్ ఖలీల్ ఇబ్రహీం హుస్సేన్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : కేంద్ర ప్రభుత్వం వక్స్ బోర్డ్ ఆస్తులను లాక్కుంటున్న సందర్భంలో సోమవారం మండలంలోని ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన కార్యక్రమం మసీదులో చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషన్ నాయక్, వేల్పుల శీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం ముస్లింల యొక్క వక్స్ బోర్డ్ ఆస్తులను లాక్కోవడం సరైన పద్ధతి కాదని, దీనినీ వెంటనే విరమించుకోవాలని కోరారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా జరగలేదని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముస్లింలకు అండగా ఉంటూ అన్ని మతాలని గౌరవిస్తుందని తెలిపారు.

సేవాలాల్ గుడి నిర్మాణం పై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో బంజారా జాతి సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పై సోమవారం గిరిజన లంబాడీల నాయకుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం శ్రీ కోదండరామ స్వామి ఫంక్షన్ హాల్ లోనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 39 తండలా గోర్ బోలి బిడ్డలు హాజరు అయి కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీకి గౌరవ సలహా కమిటీ, సేవాలాల్ గుడి నిర్మాణం కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో భూక్య శ్రీరామ్ నాయక్, గుగులోత్ కిషన్ నాయక్, గుగులోత్ శంకర్, అంగోత్ శ్రీకాంత్ నాయక్, బానోత్ రాము నాయక్, గుగులోత్ శక్రు నాయక్, ధరవత్ నాగు నాయక్, భూక్య ప్రవీణ్ నాయక్, బానోత్ శ్రీను నాయక్, వివిధ గ్రామాల బంజార జాతి ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ - మరిపెడ

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, చేనేత కార్మికుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన పద్మశాలి జిల్లా నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సాధనలో పద్మశాలి పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకమని తెలంగాణా తొలి, మలి తెలంగాణా పోరాటానికి ఆయన మార్గదర్శకంగా నిలిచారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పద్మశాలీల ఉన్నతి కోసం పాటుపడుతోందని, అందులో భాగంగానే డ్వాక్రా మహిళలకు చీరెల తయారీ కోసం సుమారు రూ.600 కోట్ల ఆర్డర్ సిరిసిల్ల నేతన్నలకు ఇవ్వటం జరిగిందన్నారు. విప్ ను కలిసిన వారిలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు కారంపూడి ఉపేందర్, జిల్లా కోశాధికారి బొమ్మ వెంకన్న,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ములక కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు మామిడాల వెంకన్న, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,మాధ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ ఆవుల వెంకన్న ఆశయాల సాధన కోసం అంకితమవుదాం..

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ- ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఇనుగుర్తి గ్రామ శాఖ కార్యదర్శి, కామ్రేడ్ ఆవుల వెంకన్న గారి సంతాప సభ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ ఆవుల వెంకన్న తన చిన్నతనం నుండే బిల్డింగ్ రంగంలో పనిచేస్తూ ఎర్రజెండా నీడలో పెరిగి ప్రజల పక్షాన ,కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు కామ్రేడ్ ఆవుల వెంకన్న అని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ,మహబూబాద్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్ సోమారపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు తాడ బోయిన శ్రీశైలం జల్లే జయరాజు, ఐద్వా మండల కార్యదర్శి, వేల్పుగొండ సావిత్ర సిపిఎం పార్టీ ఇనుగుర్తి శాఖ సభ్యులు బండి సత్యం, గంజి సంజీవరెడ్డి , బండారి వెంకన్న ,తోట యాకమ్మ ,మామిడాల భాగ్యమ్మ, మల్లెపాక యాకయ్య ,ఆరెపల్లి రాజు, ఆవుల ఉప్పలయ్య, సుంకరి జన్నయ్య, పేశెట్టి ఉప్పలయ్య, కావటి యాకయ్య, బూర వెంకన్న, ఎస్కే అమీర్, ఎండి యాకూబ్, మట్టపల్లి నరసయ్య ,మహేష్, అశోక్ ప్రజాసంఘాల నాయకులు అల్లపు రాములు తదితరులు పాల్గొన్నారు.